

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి కార్యక్రమం

**నివాళులుఅర్పించిన..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 15, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో 'జన్ జాతీయ గౌరవ్ దివస్' ఉత్సవం కార్యక్రమం జరిగింది. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జన్ జాతీయ గౌరవ్ దివస్ ఉత్సవాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న తొలి ఆదివాసి విప్లవ నాయకులు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివాసుల్లో కొత్త స్ఫూర్తిని నింపిన బిర్సా ముండా పోరాట స్ఫూర్తిని కొనియాడారు. గిరిజనులు వారి వారసత్వాన్ని కాపాడుకుని భవిషత్‌ను శక్తివంతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పద్మజ, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి వినోద్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సామూహిక లక్ష్మీనారాయణ యజ్ఞం

**కొడంగల్,నవంబర్ 15ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక ధార్మిక సేవ సమితి కొడంగల్ వారి అధ్వర్యంలో ఆదివారం సామూహిక లక్ష్మీ నారాయణ యజ్ఞం నిర్వహించనున్నట్లు ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి అద్యక్షులు డాక్టర్ హీరాలాల్ తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో 108 దంపతులచే సామూహిక లక్ష్మీనారాయణ యజ్ఞం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ యజ్ఞంలో పాల్గొనే దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించి తమ గోత్రనామాలతో సంకల్పం చేసుకొని యజ్ఞంలో పాల్గొనాలని సూచించారు.అనంతరం ప్రముఖ ప్రవచన కర్త మహా సహస్రావధాని,పద్మశ్రీ పురస్కార గ్రహిత,ఉపన్యాసకులు డాకర్టర్ గరికపాటి నరసింహారావు గారిచే ప్రవచన కార్యక్రమం ఉంటుందన్నారు.అలాగే కర్నాటక కచేరితో పాటు సంగీతం అస్వాదిస్తు శ్రీశ్రీశ్రీ దయానంద స్వాములు షాద్‌నగర్,మళయాళ ఆశ్రమం వారి ప్రవచనం ఉంటుందన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యజ్ఞాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## వైద్య వృత్తికే సమాజంలో గౌరవం

**-ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి**



-పతిభావంతులైన వైద్య విద్యార్థులకు చెక్కులను అందజేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**చేవెళ్ల నవంబర్ 15, ప్రభాతవార్త**

సమాజంలో వైద్య వృత్తికి గౌరవం ఉందని, ప్రజల ప్రాణాలను కాపాడగలిగే ఏకైక వ్యక్తి వైద్యుడు మాత్రమేనని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డిఅన్నారు.శనివారం చేవెళ్ల డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ హస్పటల్, వైద్య కశాళాలలో నూతన ఎంబిబిఎస్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రభుత్వచీఫ్‌విప్‌పట్నంమహేందర్‌రెడ్డి ప్రారంబించారు .ప్రతిభావంతులైన వైద్య విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. మెడికల్ కౌన్సిలింగ్ నుండి బంగారు పతకం కింద శివాని గౌడ్ లక్ష రూపాయలు, సునిల్ ఘూట్ కర్ 75,000.00, మహమ్మద్ అజ్మీన్ 50,000.00, ముసైబాకు 25,000.00 రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యావెత్త డైరెక్టర్ వరదారెడ్డి, ప్రిన్సిపల్ జోయారాణి,మెడికల్ సూపరిండెంట్ రామక్రిష్ణారెడ్డి ,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ గౌరీ, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్‌రావు, జిఎం నగేష్, ఎంజీఎం రవివర్మ, సిఇఓ ఆజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థినులు

**వికారాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త** ః పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థి ులు స్వపరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థి నులే అధ్యాపకులు గా ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టి, పాఠశాల నిర్వహణ బోధన కార్యక్రమాల ు విజయవంతంగా నిర్వహించారు.పాఠశాలలో విద్య ను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థి నులు ఉపాధ్యాయులుగా మారి, జూనియర్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో పాఠాల ు బోధించారు. ఈ అ నుభవం వారికి అధికార బాధ్యత, క్రమశిక్షణ, సమయపాలన గురించి అవగాహన కల్పించారు. విద్యార్థిని జాహ్నవి ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించి, పాఠశాలలోని అన్ని కార్యకలాపాల ు పర్యవేక్షించగా ఉపాధ్యాయురాలుగా మామిండ్ల శివాని, కీర్తన, నవనీత, సిరి, దివ్య, ఇంద్రజ, కీర్తి, భార్గవి, భవ్య శ్రీ, మల్లేశ్వరి,ఇందు, మాధవి, దీక్ష తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాద్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో విద్యార్థి నుల ు బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి, నాయకత్వలక్షణాలుపెంపొందించడానికిఎంతగానో దోహదపడుతుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థి ుల నైపుణ్యాన్ని అభినందించారు.ఉపాధ్యాయురాలుగాపాఠాలు బోధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, విద్యార్థిులు కూడా తమకు లభించిన ఈ అద్భుతమైనఅ నుభవంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**మహేశ్వరం,నవంబర్ 15 ప్రభాతవార్త** : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎండితండా గ్రామ పంచాయతీ నూతన భవనానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీల అభివృద్ధి లక్ష ్యం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. భవన నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఏనుగు జంగారెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షుడు దస్రు నాయక్, గ్రంథాలయ డైరెక్టర్ సేవియా నాయక్ , భూత్ అధ్యక్షుడు హరి సింగ్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నాగేందర్, రవి, బంగారుగళ్ల లాజర్, మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ , ఏఎంసీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మండల యూత్ అధ్యక్షుడు రాజు, మాజీ సర్పంచ్ రాజు నాయక్, ఆంగోత్ గోవింద్ నాయక్, నేనావత్ గోవింద్ నాయక్, సురేందర్, హనుమంతు, ప్రభు, రామావత్ మోహన్, రామవత్ గోపాల్, బద్య చెన్య , యాదు దేవేందర్ , జగన్, రామావత్ రవి, ఆంగోత్ హరి సింగ్, ఆంగోత్ గోపాల్, మెగావత్ హరి, గణేష్, తేజ, అంజి, గోపి,శీను,బన్సీ భాస్కర్, రమేష్ , రామ్లు శివ, శ్రీను, రాములు, మైసయ్య, చందు, రాకేష్, రాకేష్, అరుణ్ పాల్గొన్నారు .

# భవిత భవనాల పనులు వెంటనే ప్రారంభించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త** ః నూతనంగా మంజూరు అయిన భవిత భవనాల ప నుల ు వెంటనే మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారుల ు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి పాఠశాల భవనాల మరమ్మత్తులు, యూనిఫాం, డ్రాప్‌బాక్స్, విద్యుత్తు, టాయిలెట్స్ తదితర అంశాలపై ఎంపిడిఓ, పంచాయతీ రాజ్, ఇడబ్ల్యుఐడిసి ఏఇలు,ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవి ప్రత్యేకఅధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా జిల్లాకలెక్టర్ సమీక్షనిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతనంగా మంజూరు అయిన పెద్దేముల్, తాండూర్, చౌడాపూర్ మండలాల్లో భవిత కేంద్రాలకు వెంటనే ప నులు మొదలు పెట్టీ పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనాలపై నీరు నిలవకుండా, చెత్త చెదారం లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అ ుగుణంగా టాయిలెట్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థుల ు సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ముఖ హాజరు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యాధికారులు పాఠశాలల ు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు, పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని పౌరస అధికారాలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యల ు పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకా దేవి, పంచాయతీ రాజ్ ఇ.ఇ.ఉమేష్, ఎంఇఓ లు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

# వికారాబాద్ ప్రాజెక్టులలకు జలకళ



యాసంగి పంటలపై ఆశలు ,50 వేల ఎకరాలలో సాగుకు సిద్ధం

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జలకళ ఉట్టిపడుతున్న సాగునీటి ప్రాజెక్టులపై యాసంగి పంటలపై గంపెడాశ పెట్టుకున్నారు. జిల్లాలోని మూడు మధ్యతరహా నీటి ప్రాజెక్టులు, 400 పైగా చెర్వులు, కత్వాలుకళకళలాడుతున్నాయి.ఆగష్టు,సెప్టెంబరు మాసాల్లోనే పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకున్నాయి. ఈసారి వానాకాలం సీజన్ అనుకూలించక తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు. యాసంగి సీజన్‌పై ఆశలు పెట్టుకున్నారు. పెద్దేముల్-ధారూరు మండలాల పరిధిలో కోటపల్లి మధ్య తరహా ప్రాజెక్టు కింద 9200 ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయి. ఇందులో 6 వేల ఎకరాల వరకు రబీ పంటలు పండిస్తారు. వరి, వేరుశనగవంటి ఆరుగడి పంటలు వేసుకుంటారు. పుష్కలంగా నీటీ వసతులు ఉన్నందున వరి ధాన్యం దిగుబడులపై దృష్టి సారించారు. కుడి, ఎడమ, బేబీ కాల్వల ద్వారా ఎక్కువగా పెద్దేముల్ మండల గ్రామాలకు నీటిని సరఫరా చేస్తారు. ధారూరు మండలంలో రెండు గ్రామాలకే ప్రాజెక్టు నీరు అందుతుంది. 24 అడుగుల నీటి సామర్థ్యం గల కోటపల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు రూ.80 కోట్ల నిధులు మంజూరైనాయి. కట్ట, కాల్వల మరమ్మతులు చేపట్టనున్నారు. మున్ముందు యేటా రెండు పంటలు పండించేందుకు వీలువుతుంది. 1967లో నిర్మించిన కోటపల్లి ప్రాజెక్టుకు చాలాకాలంగా నిధులు కేటాయించడం లేదు. ఈసారి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తీసుకువచ్చి సఫలీకృతులైనారు. పరిగి నియోజకవర్గంలో లఖ్నాపూర్ మధ్య తరహా ప్రాజెక్టుకు కూడా జలకళ వచ్చింది.

2 వేల ఎకరాల ఆయకట్టు భూములలో వరి ధాన్యం పండించనున్నారు. యాలాల మండలం జుంటుపల్లి, తాండూరు మండలం జిన్గుర్తి, అల్లాపూర్ ప్రాజెక్టులు, మోమిన్‌పేట మండలం నందివాగు ప్రాజెక్టు, మర్పల్లి మండలం కొంశెట్టిపల్లి ప్రాజెక్టుల కింద 5 వేల ఎకరాలలో పంటలు పండిస్తారు. ఇవి కాకుండా మర్పల్లి, బంట్వారం, యాలాల, బషీరాబాద్, దోమ, కులకచర్ల, పరిగి, ధారూరు, వికారాబాద్, మోమిన్‌పేట, పెద్దేముల్, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల్లో గల ఊర చెర్వుల కింద రబీ పంటలు పండించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. తెలంగాణ వచ్చిన కొత్తలో ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెర్వుల పూడికతీత చేపట్టింది. పలు చెర్వులు మరమ్మతులు కూడా చేపట్టారు. దానివల్ల నీటి నిల్వలు పెరిగాయి. బోరుబావుల్లో కూడా నీటిమట్టాలు పెరిగాయి.

## ప్రతి పాఠశాలలో భాషోపాధ్యాయులను నియమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జిల్లా అద్యక్షులు

**పండిత పరిషత్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అద్యక్షులు**

**కొడంగల్,నవంబర్ 15ప్రభాతవార్త:**

భాషేతరసబ్జెక్టులవలెప్రతి పాఠశాలలో భాషోపాధ్యాయులను నియమించాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అద్యక్షులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్,గౌరవ అద్యక్షులు కరుణాకర్‌లు డిమాండ్ చేశారు.శనివారం రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఉపాధ్యాయ సంఘం అద్వర్యంలో కొడంగల్ పట్టణంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1/2005 యాక్ట్ రదాఉ్ద చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎంతో మంది తెలుగు,హిందీ ఉపాధ్యాయులుభాషా పండితులుగా అనేక సంవత్సరాలుగా పాఠశాలల్లో విధులు నిర్వహించడం జరిగిందన్నారు.చివరికి 2024 సంవత్సరంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్‌ప్రభుత్వంభాషాపండితులకు పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు.ఈ చారిత్రాత్మక పదోన్నతులు కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.అలాగే 2005 నుండి 2024 వరకు ఎంతో మంది భాషా పండితులుగా చేసిన కాలానికి ప్రతిఫలంగా నోషనల్ బెనిఫిట్ ఇవ్వాలని కోరారు.భాషేతర సబ్జెక్టుల వలే ప్రతి పాఠశాలలో భాషోపాధ్యాయులను నియమించా లన్నారు .ప్రాథమిక పాఠశాలల్లో భాషా పండితులను నియోక్తి చేయాలన్నారు.అనంతరం నూతన మండల కమిటీలను ఎన్నుకున్నారు.రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ కొడంగల్ మండల అద్యక్షులుగాఅలీభాష,ప్రధానకార్యదర్శిగా.జి.చంద్రకాంత్,మహిళాప్రతినిధిగా చంద్రకళభాయి,కోషాధికారిగా వేనయ్య,ఉపాధ్యాక్షులుగా గోవర్దన్ ,గౌరవఅద్యక్షులుగా విజయలక్ష్మీ,కేసీ.శ్రీనివాసులు,సంయుక్త కార్యదర్శిగా ప్రమిల,ప్రచార కార్యదర్శిగాశుక్లాదేవి ,జిల్లాకార్యదర్శులుగాబనలక్ష్మీ,రత్నకళలనుఎన్నుకున్నారు.అలాగేబొంరాస్‌పేట్ అద్యక్షులుగా మాధవరెడ్డి,ప్రధానకార్యదర్శిగా నరసింహులు, మహిళా అద్యక్షులుగా రిజ్వాన,కోషాధికారిగా కృష్ణను ఎన్నుకున్నారు.అలాగేదౌల్తాబాద్‌మండల అద్యక్షులుగానాగప్ప ,ప్రధానకార్యదర్శిగా ద్వారకనాధ్,మయహిళా అద్యక్షులుగాలక్ష్మీ,కోషాధికారిగారవిని ఎన్నుకున్నారు.అలాగే దుద్యాలమండలఅద్యక్షులుగావినయ్‌కుమార్,ప్రధానకార్యదర్శిగాయాదగిరి,మహిళా అద్యక్షులుగారత్నమాల,కోషాధికారిగా గోవర్దన్‌లను ఎన్నుకున్నారు. సంఘం జిల్లా ఉపాద్యక్షులు గుంజావెంకటయ్య,సత్యనారాయణ,నర్సింగ్,కోషాధికారిమహేందర్,రాషా ఉపాధ్యాయులు బాలరాజ్,రేణుకాభాయి,సమీనాకౌసర్,పుష్పలత,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించాలి

**.అయిల్ కంపెనీల అధికారులకు, పౌరసరఫరాల అధికారులకు ఆదేశాలు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**..కలెక్టరేట్‌లో ఎల్‌పిజి గ్యాస్, పెట్రోల్‌బంకుల డీలర్స్‌తో సేల్స్ ఆఫీసర్స్ జరిగిన సమావేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 15, ప్రభాతవార్త:**

ఎల్‌పిజి గ్యాస్ ఏజెన్సీలను, పెట్రోల్ బంకులను తరుచూ తనిఖీలు నిర్వహించాలని, అక్రమాలను అరికట్టాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో గ్యాస్ ఎజెన్సీ, ఆయిల్‌కంపెనీలకు సంబంధించి డీలర్స్, సేల్స్‌ఆఫీసర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్‌పిజి ఏజెన్సీల వారు వినియోగదారుల నుంచి అదనపు చార్జీలు వసూల్ చేస్తున్నారని, అదే విధంగ పెట్రోల్ బంకులలో నీరు కలిసిన కొలతలతో తక్కువ ఇంధనం పోస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నట్లు, ఎల్‌పిజి, పెట్రోల్‌బంకులలో ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దని, అలా జరిగినట్లు దృష్టికి వస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ పౌరసరఫరాల సేవలు సరిగ్గా అందించాలని అన్నారు. ఆయిల్ కంపెనీ అధికారులు, పౌరసరఫరాల అధికారులు ఎప్పటికపుడు తనిఖీలు నిర్వహించాలని అక్రమాలకు పాల్పడితే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న డిఎస్‌ఓ, తదితరుల దృశ్యం

## మోదీ సందేశాన్ని వీక్షించిన అధికారులు



భగవాన్‌బిర్సాముండాచిత్రపటానికిపూల మాలవేసి నివాళులు అర్పిస్తున్న అధికారులు

**వికారాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త** ః భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి పురస్కరించుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రం దేదియపడ, నర్మదా జిల్లా ుండి గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపేంద్ర పటేల్ తో కలిసి జెన్జాతీయ గౌరవ్ వర్ష్ పక్వాడ నవంబర్ 1 నుండి 15 వరకు పక్షంరోజులు నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ ద్వారా ప్రధాన మంత్రి సందేశాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీఎంహెచ్ఓ డి .స్వర్ణకుమారి, బీసీడీఓ మాధవరెడ్డి, అ ుబంధ శాఖల జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమ అధికారులు విద్యార్థులు వీక్షించారు. జెన్జాతీయ గౌరవ్ వర్ష్ పక్వాడముఖ్య ఉద్దేశం దేశంలోని అట్టడుగున ఉన్న గిరిజన ప్రాంతాల ు అభివృద్ధిచెందే దిశగా పనిచేస్తుంది. గిరిజనప్రాంతాల అభివృద్ధికి వికారాబాద్ జిల్లాలో13మండలాల్లోని 31గిరిజనగ్రామాలు గుర్తించడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. ప్రతి గ్రామానికి 2కోట్ల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాల ు చేపట్టేందుకు ఇట్టి నిధుల ు ఉపయోగిస్తామని అన్నారు.

## జర్నలిస్టులకు 'బండారు వైష్ణవ్ మెమోరియల్ ' అవార్డులు



అవార్డులు పొందిన సీనియర్ జర్నలిస్టులతో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్,నవంబర్ 15,ప్రభాతవార్త:**
జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా బండారు వైష్ణవ్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులను సన్మానించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జర్నలిజం రంగంలో చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ బండారు వైష్ణవ్ మెమోరియల్ ఫౌండేషన్ తరఫున మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు సన్మానించారు.పత్రికారంగం లో నిజాయితీ, నిబద్ధత, విలువలు, వాస్తవాన్ని నిలబెట్టే జర్నలిస్టుల ఆత్మను గౌరవిస్తూ ఈ వేడుక నిర్వహించబడినట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రముఖ పాత్రికేయులు కె. రామచంద్ర మూర్తి, మల్లేపల్లి లక్ష్మయ్య, దాసు కేశవరావు, పి.ఎ. రామారావు, గుండు వల్లీశ్వర్, బండారు శ్రీనివాస, ఎస్. విజయ్ కుమార్ రెడ్డి (ప్రెస్స్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు),పాషం యాదగిరి, కప్పర ప్రసాద్, ఎఫ్.ఎం. సలీం తదితరులను సన్మానించారు.

## గురుకుల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం
### - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



నార్సింగి గురుకుల పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

**నార్సింగి, నవంబర్ 15 ప్రభాతవార్త :** నార్సింగి గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని సాంఘీక గురుకుల విద్యాలయంలో రూ.20.లక్షలతో నిర్మించిన ఆధునిక పింక్ టాయిలెట్స్, వాటర్ ట్యాంక్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల బిడ్డలే చదువుకుంటారని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యా, వైద్యంకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. విద్యార్థులు ఇష్టంగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురుకుల పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్య అందించడం జరుగుతుందని, విద్యార్థుల అభిరుచుల మేరకు క్రీడల్లో సైతం నిష్ణాతులతో శిక్షణ ఇప్పఇంచడం జరుగుతుందన్నారు. ఇష్టమైన రంగంలో కష్టపడితే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణి, గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 16 నుండి డిగ్రీ, పీజీ తరగతులు ప్రారంభం

**జూబ్లీహిల్స్, నవంబరు 15, ప్రభాతవార్తః**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ మొదటి, మూడవ, అయిదవ సెమిస్టర్ కౌన్సిలింగ్ తరగతులు, పీజీ ద్వితీయ సంవత్సరం తరగతులను నవంబరు 16 నుండి నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ విద్యార్థి సేవా విభాగ డైరెక్టర్ డాక్టర్ వై. వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులు వారి అధ్యయన కేంద్రాల్లో కౌన్సిలింగ్ తరగతులకు హాజరుకావాలని సూచించారు. విద్యార్థులు మరిన్ని వివరాల కోసం అధ్యయన కేంద్రాల్లో లేదా విశ్వవిద్యాలయ పోర్టల్‌లో సంప్రదించాలని సూచించారు.

## ప్రజాస్వామ్య సమాజ అభివృద్ధికి తోడ్పడాలి



కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ యాదగిరి, ప్రిన్సిపల్ డాక్టర్ మట్టా శేఖర్

**చిక్కడపల్లి నవంబర్ 15 (ప్రభాతవార్త ) :**
బాగ్ లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జంట నగరాల్లోని వివిధ జర్నలిజం కళాశాల విద్యార్థులకు పిఆర్, జర్నలిజంపై మాస్టర్ క్లాస్ కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ యాదగిరి, ప్రిన్సిపల్ డాక్టర్ మట్టా శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై "మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం" ప్రజాస్వామ్య సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. వివిధ కళాశాల నుండి విద్యార్థులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ ఎడిటర్ మాజీ చైర్మన్ బాబ్జి, పి ఆర్ ఎస్ ఐ మాజీ చైర్మన్ కృష్ణ బాజీ విద్యార్థులకు పిఆర్ ఎంప్లాయ్మెంట్ పై తమ ప్రసంగాలను విద్యార్థులకు పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. సమన్వయ కర్తలుగా డాక్టర్ కృష్ణకుమార్, డాక్టర్, ఫాతిమా వ్యవహరించగా కార్యక్రమంలో డాక్టర్ ఖమ్మంపాటి యాదగిరి, రాజేష్ కళ్యాణ్ సెక్రటరీ పిఆర్ఎస్ఐ లు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పథకాలు



కార్యక్రమంలో పాల్గొన్న శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, ప్రొఫెసర్ ఎన్.కిషన్ తదితరులు

**చిక్కడపల్లి నవంబర్ 15 (ప్రభాతవార్త ) :** బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళా భవన్ లో చిక్కడపల్లి, ఉప్పల్ అరోరా పీజీ కళాశాలల స్నాతకోత్సవ కార్యక్రమం శనివారం సమరోహ 2025 పేరుతో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్ హాజరై ప్రారంభించి ప్రసంగించారు.సభకు ఉస్మానియా విశ్వవిద్యాలయం అకాడమిక్ ఆడిట్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.కిషన్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో విశిష్ట అతిధి గా శాస్త్రవేత్త, జి ఎస్ ఎల్ డి ఆర్ డి ఓ డాక్టర్ సంజయ్ కుమార్ సాహూ, మేనేజింగ్ డైరెక్టర్ ఐడియా బైట్స్ శ్రీనివాస్ రెడ్డి కట్ట ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్‌శాస్త్రి, అరోరా గ్రూప్ చైర్మన్ నిమ్మటూరి అనుదీప్, డైరెక్టర్ ప్రదోష్ చంద్ర పట్నాయక్, డాక్టర్ ఆర్ సుష్మ, విభాగాధిపతులు బి సంతోష్ కు మార్, ఎం సుందరం, డాక్టర్ నజియా అఫ్రోజ్, ఆర్ అర్జున్ రా వు, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్నాతకోత్సవం సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పథకాలు అందజేశారు టాప్ టెన్ ర్యాంకులు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎక్సలెన్స్ సర్టిఫికేట్స్ అందజేశారు.

## ప్రమాదాల నివారణకు పౌరులుగా ముందుండాలి

**కూకట్‌పల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**
రోడ్డు ట్రాఫిక్ ప్రమాదం వల్ల ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన, ప్రభావితమైన వారిని గుర్తుంచుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి నవంబర్ మూడవ ఆదివారం నాడు వరల్డ్ డే ఆఫ్ రిమెంబర్స్ ఫర్ రోడ్డు ట్రాఫిక్ విక్టిమ్స్ జరుపుకుంటాము. ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫిడరేషన్ సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ డే ఆఫ్ రిమెంబర్స్ ఫర్ రోడ్డు ట్రాఫిక్ విక్టిమ్స్ 2025 కార్యక్రమాన్ని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ 7వ ఫేస్ గీతాంజలి మోడల్ హై స్కూల్ సహకారంతో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి మోడల్ హై స్కూల్, విద్యార్థులచే వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణ వద్ద క్యాండిల్లు వెలిగించి, రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలు శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడం బాధాకరమని, రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతాయని అన్నారు. అలాగే ఈ మధ్యకాలంలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి, ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫిడరేషన్, సంస్థ సీఈవో సముద్రాల కిరణ్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సముద్రాల కిరణ్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి సంవత్సరము 1.35 మిలియన్ల మనుషులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారని అలాగే సగటున ప్రతిరోజు 3700 మంది ప్రపంచవ్యాప్తంగా ఏదో ఒక మూలన రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో



భారత దేశము టాప్ టెన్‌లో ఉండటం చాలా బాధాకరమని ఆయన తెలిపారు. ప్రతి గంటకు 53 ప్రమాదాలు నాలుగు నిమిషాలకు ఒక మనిషి రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని, ప్రతిరోజు 377 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆందోళనకర పరిణామంగా అభిప్రాయపడ్డారు. గీతాంజలి పాఠశాల ప్రిన్సిపాల్ కొల్లూరి రవిబాబు మాట్లాడుతూ రహదారి భద్రతలో శాశ్వత మార్పును నడిపించే ఇంజన్ విద్యార్థులు, యువత మనస్సులు జ్ఞానంతో సాధికారత పొందినప్పుడు, వారు తమ ఇళ్లు, పాఠశాలలు పరిసరాల్లో సురక్షితమైన వీధులకు అంబాసిడర్‌లు అవుతారన్నారు. కూకట్‌పల్లి, హౌసింగ్ బోర్డ్ 7వ ఫేస్, నివసితుడు అనిల్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా, మనల్ని మనం మాత్రమే కాకుండా రహదారిని పంచుకునే ప్రతి వ్యక్తిని రక్షి ంచుకుంటామని దాని ద్వారా మన రహదారులను, వీధులను అందరికీ సురక్షితంగా మార్చగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి మోడల్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాలనీవాసులు వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, మస్తాన్, నాలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

**- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి**

**నాంపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త :** అనాదికాలంగా వస్తున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉత్కృష్టమైనవని, వాటిని పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ అన్నారు. మన సంస్కృతిలో భాగాలైన సంగీతం, నృత్యం, లలితకళలన్నింటిపట్ల చిన్నతనం నుంచే పిల్లలకు అవగాహన అభిరుచిని పెంపొందించి అభ్యసింపజేయాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీల సౌజన్యంతో నవ్యనాటకసమితి ఆధ్వర్యంలో నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన వైభవంగా నిర్వహిస్తున్న నవదిన స్వర్ణోత్సవాల్లో భాగంగా 50వ అఖిల భారత సంగీత నృత్యపోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ విశిష్ట అతిథులు జి. వసుంధర, సంస్థ అధ్యక్షుడు వి.విజయకుమార్, కార్యదర్శి ఆర్ఎస్.సుధారాణి, ఎన్.సుధామాల తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించారు. స్వాగతోపన్యాసంలో వి.విజయకుమార్ అఖిల భారత సంగీత నృత్యపోటీల ప్రహసన ప్రస్తానాన్ని సవివరపరచగా డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో



నవ్యనాటకసమితి సంగీత నృత్య పోటీల ప్రారంభించిన జస్టిస్ ఎ.లక్ష్మీనారాయణ, రమణాచారి, ఫణీంద్ర, విజయకుమార్, సుధామాల, వసుంధర తదితర కళాకారులు, నాట్యగురువులు

గత ఆరున్నర దశాబ్దాలకుపైగా సంస్థ జాతీయస్థాయిలో శాస్త్రీయ సంగీత నృత్యపోటీలను నిర్వహిస్తూ యువకళాకారులను ఇతోధికంగా ప్రోత్సహిస్తున్న నవ్యనాటకసమితి కళాసేవ అపూర్వ సాంస్కృతిక యజ్ఞమని కొనియాడారు. సమితి వ్యవస్థాపకులు వేమరాజు నరసింహారావు క్రమశిక్షణ, సమయపాలన, నిస్వార్థ సేవా గుణమున్న ఆదర్శప్రాయుడని, అందువల్లనే 67 సంవత్సరాలుగా సమితి వర్ధిల్లుతోందని అన్నారు. సమితి కార్యక్రమాలు నిత్యనూతనత్వంతో వైవిధ్యభరితంగా ఉంటున్నాయని జి.వసుంధర కితాబిచ్చారు.అనంతరం కూచిపూడి నృత్యం జూనియర్ విభాగంలో పోటీలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. నృత్యగురువులు నిష్టల సుధామాల,డా. ఇందిరాహేమ, మధుమతి కులకర్ణిలు సమన్వకర్తలుగా వ్యవహరించారు.

# బతుకమ్మకుంట బాగుందా..!

**-వాకర్లతో మాట్లాడిన హైడ్రా కమిషనర్**

**-సంతృప్తి వ్యక్తం చేసిన వాకర్లు**

**హైదరాబాద్, నవంబర్ 15,ప్రభాతవార్త:**
హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం బతుకమ్మకుంటను సందర్శించారు. సాయంత్రం 6 గంటల సమయంలో బతుకమ్మ కుంట చుట్టూ వాకర్లతో కలిసి నడిచారు. బతుకమ్మ కుంట అభివృద్ధి పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది వాకింగ్ కు వస్తున్నారు. ఎలా ఉపయోగపడుతోంది.. ఈ పరిసర ప్రాంత ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. బతుకమ్మ కుంట యిప్పుడు మాకందరికీ విహార కేంద్రం అయ్యిందని స్థానికులు కమిషనర్ కు చెప్పారు. బతుకమ్మ కుంట అందుబాటులో రావడంతో ఈ పరిసర ప్రాంతాల రూపురేఖలే మారిపోయాయని... వాకింగ్ చేసుకుంటూ ఆరోగ్యాలు కాపాడుకుంటున్నామని అన్నారు. ఒకప్పుడు దుర్గంధంతో వ్యాధులు భారిన పడేవాళ్ళమని యిప్పుడు ఆరోగ్యాలు కాపాడుకు తున్నామన్నారు. పిల్లలకు మంచి



వాకర్స్‌తో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

క్రీడా స్థలంగా మారిందని చెప్పారు. ఈ చెరువును సెప్టెంబర్ 28న ప్రారంభించామని... చెరువు చుట్టూ వేసిన మొక్కలు పెద్దవైతే మరింత ఆరోగ్యవంతంగా పరిసరాలు మారుతాయని కమిషనర్ చెప్పారు. చెరువును యింతే శుభ్రంగా కాపాడుకోడానికి హైడ్రాతో కలిసి పని చేయాలని అక్కడి వాకర్లను కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా కమిషనర్‌తో ఫోటోలు దిగి చాలా మంది పదిలపరచుకున్నారు. చిన్నారులు థాంక్ యూ సార్ అంటూ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో డిఆర్ఎస్ స్కూల్ విద్యార్థులు

**హైదరాబాద్ నవంబరు 15, ప్రభాతవార్త**
బాలల దినోత్సవం సందర్భంగా విద్యా, కళలు మరియు అథ్లెటిక్స్‌లో అంతర్జాతీయంగా, జాతీయంగా అత్యంత ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థులకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనుబంధ సంస్థ అయిన చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఈ మేరకు నాయిస్ మేకర్స్ ఈవెంట్స్ సంస్థ సహకారంతో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేతలు డా.పావని, డా.సరయు దేవభక్తుని చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కిన విద్యార్థిని విద్యార్థులు డెహ్రాడూన్‌లోని ఆసియన్ ఓపెన్ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ ట్రోఫీ 2025లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన మిష్కా అగర్వాల్‌కు 'ది గ్లైడింగ్ గ్లోరీ అవార్డు"ను, సిబిఎస్ఈ క్లస్టర్ గోల్డ్ మెడలిస్ట్‌గా అథ్లెటిక్స్‌లో అత్యుత్తమ విజయానికి మరియు జాతీయ టాప్ 5 అథ్లెట్లలో స్థానం సంపాదించినందుకు బర్ధవల్ శివ శంకర్‌కు ది స్ప్రింటింగ్ స్టార్ అవార్డును, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి డిజైన్ ఛాంపియన్‌షిప్ (సౌత్ జోన్)లో మొదటి స్థానాన్ని పొందిన అదితి సోమ కు ది విజనరీ డిజైనర్ అవార్డును, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో భరతనాట్యంలో నైపుణ్యం ప్రదర్శించిన కీర్తన రెడ్డి మడమడకలకు కల్చరల్ హార్మనీ



చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను సాధించిన డిఆర్ఎస్ స్కూల్ విద్యార్థులు

అవార్డును, అంతర్జాతీయ పాఠ్యాంశాల యొక్క పదవ తరగతి బోర్డు పరీక్షలలో అన్ని సబ్జెక్టులలో సాధించినందుకు ఆరుషి ముదిగొండకు ది అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డును, సర్టిఫికెట్‌లను గుండ్ల పోచంపల్లి, డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేసారు. ఈ సందర్భంగా డిఆర్ఎస్ ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ.వేణుగోపాల్ విజేతలను అభినందించి మాట్లాడుతూ ఈ వేడుక విద్యార్థుల యొక్క ఆనందకరమైన సారాన్ని క్రీడా, సంగీతం, సృజనాత్మకతను పెంపొదిస్తుందని, విద్యార్థులలో దాగి ఉన్న సృజన శక్తి, పరిశోధనలు రేపటి భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ ఐఎస్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్, రెసిడెన్సియల్ హెడ్ రాజేందర్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, అడ్మిన్ హెడ్ వినోద రంజన్ పాల్గొన్నారు.

## లక్కీషా విగ్రహాన్ని పార్లమెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలి

**సైఫాబాద్, నవంబరు 15 ప్రభాతవార్త:** దేశంలోని ప్రముఖ వ్యాపారుల్లో ఒకరు, ఢిల్లీ ప్రజలు బంజారా సమాజం కోసం తన ప్రాణాలను అర్పించిన లక్కీషా బంజారా విగ్రహాన్ని పార్లమెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసి భారత రత్న అవార్డును ప్రకటించాలని తెలంగాణ గోర్ సేన అధ్యక్షుడు రాందాస్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్కీషా చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, గోర్‌బోటి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని కోరారు. లక్కీషా 1675 నవంబరు 24, 25 తేదీలలో ఢిల్లీ నగరాన్ని వీడారని, ఆ రోజును పురస్కరించుకుని తండా



సమావేశంలో మాట్లాడుతున్న రాందాస్‌నాయక్

ల్లో, నగరాల్లో లక్కీషా బంజారా భోగ్ భండారో పూజా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన బంజారాలకు విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోతే దశలవారిగా ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రాజునాయక్, తిరుపతి నాయక్, హరిలాల్ నాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ' తెలంగాణ సౌర రైతుల సాధికార సమ్మేళనం '

**నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వాహణ**

**తెలంగాణ పీఎం కుసుమ్ ఫార్మర్స్ అడ్వయిజర్ సంతోష్**

**హైదరాబాద్, నవంబర్ 15,ప్రభాతవార్త:**
తెలంగాణ పీఎం కుసుమ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు, రేపు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో తెలంగాణ సౌర రైతుల సాధికార సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అడ్వయిజర్ సంతోష్ రావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యక్షులు ఆదినారాయణ, గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి. రమేశ్, కార్యవర్గ సభ్యుడు రాజకృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ 2019లో ప్రారంభించిన పీఎం కుసుమ్ పథకం ద్వారా అనేక మంది సౌర రైతులకు ఆర్థిక స్వావలంభన లబించిందన్నారు. ఈ పథకం వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములు కలిగిన రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే సోలార్ రేడియేషన్ ఎక్కువగా ఉన్నప్పుడు అధిక విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఒక రైతు కాని, ఫార్మర్ సొసైటీకి హాఫ్ మెగావాట్ నుంచి 2 మెగా వాట్ల వరకు ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, ఒక మెగావాట్ ఉత్పత్తి చేయాలంటే సుమారు మూడున్నర నుంచి నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందన్నారు. 25 ఏండ్ల కాలపరిమితి కలిగి ఈ పథకంలో యూనిట్కు రూ.3.13 ధరను డిస్కమ్ నుంచి చెల్లిస్తుందని, నాబార్డు నుంచి రైతుకు వడ్డీ రాయితీ కూడా ఉంటుందని, బ్యాంకులో రుణ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. ఒక మెగా వాట్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలంటే రూ.4కోట్ల వ్యయమవుతుందని, బ్యాంకర్లు సైతం రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయని, కేవలం 15 నుంచి 20



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంతోష్‌రావు, గంగారెడ్డి, రమేష్ తదితరులు

శాతం మాత్రమే చెల్లిస్తే మిగతా మొత్తం రుణం లబిస్తుందన్నారు. ప్రాజెక్టు కోసం వినియోగించే భూమిని మార్టిగేజ్ చేయాల్సి ఉంటుందన్నారు. రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో సత్ఫలితాలనిస్తోందన్నారు.ఈ పథకం ప్రకటించిన క్రమంలో తెలంగాణ నుంచి వేలాది మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో 883 మంది రైతులు అర్హత సాదించారన్నారు. వారికి డిస్కంతో ఒప్పందం కుదిరిందన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిపై గత మూడు నాలుగు నెలల నుంచి రైతులకు తమ అసోసియేషన్ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. 16, 17న జరిగే సమ్మేళనంలో సౌర విద్యుత్ ఉత్పత్తి పరికరాలను ప్రదర్శిస్తున్నామని, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఉత్పత్తిదారులు వస్తున్నారని తెలిపారు. సోలార్ ప్లాంట్ పెట్టాలంటే భూమి సర్వే, లీగల్ డాక్యుమెంటేషన్, వాల్యుయేషన్, సాయిల్ సాంపిల్ తదితర ప్రక్రియలుంటాయని, వాటిపై టీఎస్‌రెడ్కో, డిస్కమ్ నిపుణులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ముఖ్య అతిధులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు.

## నిత్య యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం : మల్లారెడ్డి

**నార్సింగి, నవంబర్ 15 ప్రభాతవార్త :** నిత్య యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యంను పొందుతామని తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి పేర్కొన్నారు. నార్సింగి మున్సిపాలిటీ జన్వాడలోని ఎస్ఎంపి యూనివర్సల్ స్కూల్‌లో అండర్-14, అండర్-18 విభాగాలలో "12.వ,ఇంటర్ డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ చాంఫియన్‌షిప్-2025" పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో వివిధ జిల్లాల నుంచి 600.మంది విద్యార్థులు పాల్గొని అద్భుతమైన యోగా విన్యాసాలు చేశారు. శరీరంను స్ప్రింగ్‌లా తిప్పుతూ విద్యార్థులు వేసిన యోగా విన్యాసాలు ఆహుతులను అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ యోగా శరీరం-మనస్సు రెండింటిని చురుగ్గా మారుస్తుందని తెలిపారు. ఎదిగే వయసులో ఉన్న చిన్నారులు నిత్యం యోగాసనాలు వేస్తే శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు చురుగ్గా ఉంటారని, ఏది నేర్చుకున్నా ఒంటబడుతుందన్నారు. భారతదేశంలో యుగ యుగాల నుంచి యోగ విద్య సాధన జరుగుతుందని, ఐదారు శతాబ్దాల నుంచి మనదైన యోగ విద్యను మన నుంచి విదేశీ పాలకులు దూరం చేశరన్నారు. యోగా ప్రాధాన్యతను గుర్తించిన ప్రధాని నరేంద్రమోడీ యోగాకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకు వచ్చారన్నారు. ప్రతీ ఒక్కరూ యోగను తమ దిన చర్యలో భాగంగా మార్చుకోవాలని, ఆరోగ్యవంతులైన భావి భారత పౌరులుగా మారాలని




తెలంగాణ రాష్ట్రస్థాయి యోగా చాంఫియన్‌షిప్ సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ యోగా పోటీలలో కరీంనగర్ జిల్లా తెలంగాణ చాంఫియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఓవరాల్ ప్రదర్శనలో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో, నిజామాబాద్ జిల్లా ద్వితీయ స్థానంలో, మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు తెలంగాణ ఒలంపిక్ ప్రతినిధులు, ఎస్ఎంపి యూనివర్శల్ స్కూల్ చైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డిలు బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, యోగా గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డా.బి.విజయభారతి పుస్తకాలు ఆవిష్కరణ



విజయ కవితలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మేర్సి మార్గరేట్

**సైఫాబాద్, నవంబరు 15 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ రచయిత్రి, తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ డా.బి.విజయలక్ష్మి 84వ జయంతి సందర్భంగా బొజ్జా తారకం ట్రస్ట్, డా.బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విజయభారతి పుస్తకావిష్కరణ సభ కార్యక్రమం జరిగింది. 'ఆత్మగౌరవ పోరాటాలు-ఒక పరిశీలన' అనే పుస్తకాన్ని ప్రముఖ చరిత్రకారులు డా.సంగిశెట్టి శ్రీనివాస్ ఆవిష్కరించగా, విజయ కవితలు (కవితా సంపుటి) అనే పుస్తకాన్ని ప్రముఖ రచయిత్రి మేర్సి మార్గరేట్ ఆవిష్కరించారు. ఈ సభకు అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ డా.కె.లింగయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయభారతి పురాణాలను దళిత బహుజన దృక్పథంతతో విశేషించిన పరిశోధకురాలని, అంబేద్కర్, పూలే జీవిత చరిత్రలను రచించిన రచయిత్రి, ప్రత్యామ్నాయ చరిత్రకారిణి అని కొనియాడారు. ఆమె రచించిన ఆత్మగౌరవ పోరాటాలు-ఒక పరిశీలన, విజయ కవితలు అద్భుతంగా ఉన్నాయని, అందరూ చదవదగ్గ పుస్తకాలని చెప్పారు. ఈ పుస్తకాల ద్వారా మనిషి పరిణి చెందగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో డా.కోయ కోటేశ్వర్‌రావు, గీతారామస్వామి, దళిత స్త్రీశక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గనుమల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వారు ఆమె చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు.

### పివిఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ హైవేపై అదుపుతప్పిన కారు

**మెహిదీపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త :** పి వి ఎన్ ఆర్ ఎక్స్ ప్రెస్ హైవే పై ఓ కారు అదుపుతప్పిన సంఘటన గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ బైరి రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాంపల్లి నుండి అత్తాపూర్ వైపు వెళ్తున్న టీఎస్ 10 ఎఫ్ జి 7011 కారులో ముగ్గురు మహిళలు, ఒక డ్రైవర్ సందీప్ బ్లూ ప్రయాణిస్తున్నారు. పివిఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ హైవే 25 వద్దకు రాగానే కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలకు స్వల్ప గాయాలు కావడంతో స్థానికంగా ఉన్నటువంటి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. బాధితులు ఎలాంటి ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

## స్కూటీని ఢీకొట్టిన లారీ

**మహిళ ఉద్యోగి అక్కడికక్కడే మృతి**

**బాచుపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :** స్కూటర్ పై వెళుతున్న మహిళ ఉద్యోగిని వెనుక వైపు నుండి వచ్చిన లారీ బలంగా ఢీకొట్టడంతో స్కూటీ నడిపిస్తున్న మహిళ అక్కడికక్కడే చనిపోయింది. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం నల్లగండ్లకు చెందిన చొప్పల్లి తేజస్విని (34) శనివారం ఉదయం నల్లగండ్ల నుండి రోజు మాదిరిగానే ఉదయం తన స్కూటీపై బాచుపల్లిలోని తాను పనిచేసే పరిశ్రమకు బయలుదేరింది. మియాపూర్ చౌరస్తా దాటి ఐడి ఏబొల్లారం చౌరస్తా వద్దకు రాగానే వెనుక నుండి బొల్లారం వెళ్లడానికి మూలమలుపు తిరుగుతున్న లారీ స్కూటీని ఎడమవైపు ఢీ కొట్టి ఐడిఏ బొల్లారం వైపు మళ్ళింది. దీంతో స్కూటీ పై నుండి కింద పడిపోయిన తేజస్వి పొట్టపై భాగం నుండి లారీ వెనకాల టైరు వెళ్లిపోయింది. దీంతో పొట్ట భాగం పూర్తిగా చితికిపోయి తీవ్ర రక్తస్రావం జరిగి తేజస్వి అక్కడికక్కడే చనిపోయింది. లారీ డ్రైవర్ వేగంగా, నిర్లక్ష్యంగా లారీ నడిపిన కారణంగానే తన భార్య చనిపోయిందని తేజస్వి భర్త ఉదయ్ కిషోర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై పాతబస్తీలో అవగాహన ర్యాలీ



కార్యక్రమంలో పాల్గొన్న ఫలక్‌నుమా ఏసిపి జావిద్,కాలాఫత్తర్ సిఐ మహ్మద్ ఖలీల్ పాషా

**చార్మినార్,నవంబరు 15 ప్రభాతవార్త :**
సైబర్ నేరాల పట్ల పాతబస్తీ ప్రజలలో అవగాహన కల్పించటానికి శనివారం కాలాఫత్తర్ పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.మోచీకాలనీలో జరిగిన సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో ఫలక్‌నుమా ఏసిపి జావిద్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాలని,అనుమానం వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.సమావేశంలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పలు బస్తీలలో పోలీసులు సైబర్ క్రైమ్‌పై అవేర్‌నెస్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలాఫత్తర్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఖలీల్ ఫాషా,ఎస్ఐ శ్రీనివాస్,మోచీ కాలనీ బస్తీ సంఘం ప్రతినిధి కుమార్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ భాస్కర్




సమావేశంలో మాట్లాడుతున్న కామాటిపుర ఇన్‌స్పెక్టర్ భాస్కర్

**చార్మినార్,నవంబరు 15 ప్రభాతవార్త :**
విద్యార్దులు సైబర్ నేరాలు పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలని కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ అన్నారు. బహదూర్‌పుర చౌరస్తాలో ఉన్న ఏషియన్ గ్రామర్ స్కూల్, కళాశాలలో జరిగిన సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫోన్‌కు వివిధ మాద్యమాల ద్వారా వచ్చే ఎటువంటి లింక్ యాప్‌లను తెరవ కూడదని తెలిపారు.సైబర్ నేరాలకు గురైన సమయంలో 1930 నెంబరుకు సమాచారాన్ని ఇవ్వాలని ఆయన తెలియజేశారు.సైబర్ క్రైమ్ మోసాలు పట్ల విద్యార్దులు చాలా జాగ్రత్తగా ఉండలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కామాటిపుర ఎస్ఐ నాగరాజు,ఎస్ఐ స్వర్ణ,ఏషియన్ గ్రామర్ స్కూల్,కళాశాల కరస్పాండెంట్ తస్లీం,ప్రిన్సిపాల్ రేష్మా జమీర్,వైస్ ప్రిన్సిపాల్ ఉమ్రానా బాన్ విద్యార్దులు పాల్గొన్నారు.

## వంద మంది బ్రాహ్మణులకు స్వయం పాకం పంపిణీ



బ్రాహ్మణులకు స్వయంపాకం దానం చేస్తున్న అరుణాచల శివసేవా సత్సంగ్ ప్రతినిధులు.

**నార్సింగి, నవంబర్ 15 ప్రభాతవార్త :** కార్తీక మాసంలో చేసిన దానాలకు అనంతమైన పుణ్యం లభిస్తుందని మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం మణికొండలో అరుణాచల శివసేవా సత్సంగ్ ప్రతినిధులు 100.మంది బ్రాహ్మణులకు స్వయం పాకను దానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్లిన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దాన,ధర్మాలు చేయడం సనాతన ధర్మంలో భాగమన్నారు. ప్రకృతి సిద్ధంగా జీవించడం, పంచభూతాలను పూజించడం, ప్రాణులన్నింటిని సమభావంతో చూడడం, సర్వేజనః సుఖినో భవంతూ అనడం హైందవ ధర్మంలో ఉన్న గొప్ప లక్షణమన్నారు. పెద్దలంతా సనాతన ధర్మంను ఆచరిస్తూ, తమ బిడ్డలచేత ఆచిరింపచేయాలని రామకృష్ణారెడ్డి సూచించారు.

## సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

**ముషీరాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తెలిపారు. శనివారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని దోమలగూడ, అరవిందనగర్ కాలనీలో 14లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరవింద్ కాలనీలో రోడ్డు అధ్వాన్నంగా మారటంతో పాటు, ఓ మ్యాన్‌హోల్ వద్ద పెద్ద గొయ్యి ఏర్పడటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల సమస్య పరిష్కరించేందుకు అరవింద్‌కాలనీ వినాయక దేవాలయం నుంచి నాలా వరకు నూతన రోడ్డు ఏర్పాటుచేయాలని ప్రతిపాదనలు పంపించి, రోడ్డు శాంక్షన్ చేయించి, నేడు పనులు ప్రారంభించటం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి ఆయా సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వల్లాల శ్యాంయాదవ్, ఎస్‌డి సాయికృష్ణ, నాయకులు ఆర్.రాంచందర్, రాజేష్, రాజశేఖర్‌గౌడ్, గద్దె వేణు, ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీకాంత్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చాలి



బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న జంపనప్రతాప్

**కంటోన్మెంట్, నవంబర్ 15 ప్రభాతవార్త:** ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. గౌతమ్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో ఈ క్రీడా మైదానంలో కబ్జాకు గురి కాగా దానిని కాపాడి తమ సొంత నిధులతో క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ,ఖోఖో, బ్యాడ్మింటన్, రన్నింగ్ వంటి క్రీడల్లో పాల్గొన్న విజేతలకు జంపన చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సంతోష్,ప్రిన్సిపాల్ అనుపమ, ఇన్‌ఛార్జి రవిందర్, రహమాత్, విశాలక్ష్మి,పింకి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ముకుల్



కార్ఖాన గన్‌రాక్ ఎన్‌క్లేవ్ హై స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకల్లో ఎస్.జి.ఎఫ్. అధినేత ముకుల్

**కంటోన్మెంట్, నవంబర్ 15 ప్రభాతవార్త:** బాలలదినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ 3వ వార్డు కార్ఖానలోని గన్‌రాక్ ఎన్‌క్లేవ్ హై స్కూల్‌లో శనివారం నిర్వహించిన వేడుకలకు శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ముఖ్య అతిథిగాహాజరై చిన్నారులకు ఆట వస్తువులు, బొమ్మలు అందజేశారు. ఈ సందర్భంగా ముకుల్ మాట్లాడుతూ విద్యార్థులు గురువుల ద్వారా మంచి విద్యా బుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అకాంక్షించారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు పూర్తి చేయాలి : టీఎన్



2వ వార్డు క్రిష్ణా నగర్‌లో నిరుపయోగకరంగా ఉన్న కమ్యూనిటీ హాల్‌ను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నేత టీ.ఎన్.శ్రీనివాస్

**కంటోన్మెంట్, నవంబర్ 15 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 2వ వార్డు రసూల్ పుర క్రిష్ణా నగర్‌లోని కట్ట మైసమ్మ సమీపంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.64 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను పూర్తి చేసి స్థానిక ప్రజలకు అంకితం చేయాలని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం అర్ధాంతరంగా నిలిచి పోయిన కమ్యూనిటీ హాల్‌ను కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకుల ప్రతినిధి బృందంతో సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టీ.ఎన్. మాట్లాడుతూ నిధుల కొరతతో అర్ధాంతరంగా నిలిచిపోయిన కమ్యూ నిటీ హాల్ నిర్మాణం పనులను పూర్తి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుమార్ ముదిరాజ్,దేవుపల్లి శ్రీను,శ్యామ్‌రెడ్డి, కుమార్ గౌడ్,పోచమ్మ, ఎల్లమ్మ,శారధ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గర్వం, స్వాతంత్ర్య స్ఫూర్తికి బిర్సా ముండా ప్రతీక



**నిజాంపేట్, నవంబర్ 15, ప్రభాతవార్త**

భారతదేశ స్వాతంత్ర్య సమరంలో తన ధైర్యసాహసాలతో, ఆదివాసీ సమాజ హక్కుల కోసం చేసిన పోరాటంతో ప్రత్యేక స్థానం పొందిన మహానాయకుడు బిర్సా ముండా. ఆదివాసీ గర్వం స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అని ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు తెలిపారు. బిర్స ముండా జయంతిని పురస్కరించుకొని నిజాంపేట్‌లోని వారి కార్యాలయంలో బిర్స ముండా చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 15న బిర్స ముండా జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా ఆచరిస్తారని అన్నారు. ఆదివాసీ సముదాయ హక్కులు, సంస్కృతి, స్వాభిమానాన్ని రక్షించడానికి ప్రాణాలు అర్పించిన వీరుడు బిర్సా ముండా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కిరణ్, కమలాకర్, సుహర్షిణి, సాయి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్‌నేరాలు, మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అవగాహనా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న అడిషనల్ డీసీపీ బి.ఆనంద్

**ముషీరాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త:** సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్‌జోన్ డీసీపీ కే.శిల్పవల్లి, అడిషనల్ డీసీపీ బి.ఆనంద్ సూచించారు. శనివారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సెయింట్ పీయుస్ జూనియర్ కళాశాలలో, గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో, దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏవీ కళాశాలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలో ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా సురక్షితంగా ఉండాలనే ఉద్దేశ్యంతో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930కి ఫోన్ చేసి, ఫిర్యాదు చేయాలని సూచించారు. సెల్‌ఫోన్‌లలో వచ్చే ఓటీపీ మెసేజెస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, లింకులు ఏవీ ఓపెన్ చేయకూడదని, ఏదైనా అనుమానం వస్తే పోలీసులను సంప్రదించాలని సూచించారు. యువత మాదక ద్రవ్యాల వినియోగం విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని, మాదక ద్రవ్యాల జోలికి వెళ్తే యువత వారి భవిష్యత్తును కోల్పోతారని హెచ్చరించారు. ఎవరైనా యువతను మాదక ద్రవ్యాల వైపు ప్రేరేపిస్తే అప్రమత్తమై, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ అవగాహనా కార్యక్రమాలలో దోమలగూడ సీఐ అంజద్ అలీ, ముషీరాబాద్ ఎస్‌హెచ్‌ఓ జి.రమేష్‌బాబు, ముషీరాబాద్ డీసీ నదీమ్, గాంధీనగర్ డీఐవెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఖ్యాతి పొందిన వ్యక్తి చాచా నెహ్రూ : సముద్రాల వేణుగోపాలచారి



ప్రసంగిస్తున్న మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి

**చిక్కడపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త :** అలీనోద్యమ నిర్మాతగా ప్రపంచ ఖ్యాతి పొందిన వ్యక్తి మాజీ ప్రధాని మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు దక్కుతుందని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళాదీక్షితులు కళావేదిక లో వి.కె.ఎస్.శరణ్య వెల్ఫేర్ సొసైటి , పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం " చాచా నెహ్రూ చెకుముకి అవార్డు ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వాలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సేవారత్న డాక్టర్ మునగా రామ్మోహన్ రావు మాట్లాడారు. అనంతరం అవార్డు గ్రహీతలు పాయల్ శర్మ, సిద్ధిగొండ ఆర్తి, నీతు కుమారి చౌదరి, వైభవ్ శర్మ, కలాల్ వచనశ్రీ, ఎన్.దాశేశ్వర్, ఎమ్.మునేష్, టి.అశ్రీత్ లను ఘనంగా చాచా నెహ్రూ అవార్డుతో సత్కరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే అంశంపై జరిగిన కవిసమ్మేళనంలో కవులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వి.కె.ఎస్.శరణ్య వెల్ఫేర్ సొసైటి సభ్యులు మహ్మద్, కవయిత్రి డాక్టర్ రాధ కుసుమ, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, సభ్యులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**: మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్**



ఇండోర్ క్రికెట్ ప్రాక్టీస్ నెట్ కోర్ట్‌ను ప్రారంభిస్తున్న ధనరాజ్ యాదవ్

**నిజాంపేట్, నవంబర్ 15, ప్రభాతవార్త**

కత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ గ్రీన్ ఫీల్డ్స్ కాలనీలో పిల్లలు, యువకులు ఖాళీ సమయాల్లో ఆటలు ఆడుకునేందుకై నూతనంగా ఏర్పాటు చేసిన ఇండోర్ క్రికెట్ ప్రాక్టీస్ నెట్ కోర్ట్‌ను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ ప్రెసిడెంట్ ఎంఎస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రావు, కమిటీ సభ్యులు ఫణి రాజు, సురేష్ రెడ్డి, కాలనీ వాసులు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయిస్తాం

**: మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి**



విద్యార్థులకు కిట్స్ ను అందజేస్తున్న సురేష్‌రెడ్డి

**జీడిమెట్ల, నవంబర్ 15, ప్రభాతవార్త**

మహావీర్ ఇంటర్నేషనల్ చారిటబుల్ ఆర్గనైజేషన్ ద్వారా సిడికె గ్లోబల్ ఇన్వెస్టర్స్ వారి సహకారంతో సుభాష్ నగర్ డివిజన్, సూరారం కాలనీ, మరాఠీ బస్తీలోని ఎంపీపీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు బడి పిల్లలకు స్కూల్ బ్యాగ్‌తో పాటు, నోట్ బుక్ పెన్సిల్లు కంపస్ బాక్సులను మాజీ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు డివిజన్‌లోని దాతల సహకారంతో ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేసేందుకు కృషి చేస్తానని అన్నారు. గతంలో గ్లాండ్ ఫార్మా కంపెనీ సహకారంతో సూరారం కాలనీలో ఉన్నతపాఠశాలలో తరగతి గదుల నిర్మాణం చేసుకోవడం జరిగిందని అన్నారు. అన్ని దానాలలో విద్యధానం గొప్పదని నమ్ముతానని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విషయంలో సహకరిగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, చారిటబుల్ చైర్మన్ వీణ జెన్, స్కూల్స్ వింగ్ ఇన్చార్జ్ రేష్మ సంచిట్టి, పాఠశాల హెడ్ మినిస్ట్రిస్ సంగీత, టీచర్లు గాయత్రీ దేవి, శిరీష, నాగమణి డివిజన్ మహిళా ప్రెసిడెంట్ మంగ, వరలక్ష్మి, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భర్త కనిపించడంలేదని భార్య ఫిర్యాదు

**గోషామహల్,నవంబర్ 15ప్రభాతవార్త:** రోజు మాదిరి గానే తమ్ముని ద్విచక్రవాహనంపై వదిలి వెళ్లినఅన్న కనిపించడం లేదని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈసంఘటన గోషామహల్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో చోటు చేసుకుంది.ఎస్.ఐ అరవింద్‌గౌడ్ కథనం ప్రకారం... వివరాలు ఇలా ఉన్నాయి. పురానాపూల్ మురళీనగర్ ప్రాంతానికి చెందిన కె.యాదయ్య కుమారుడు చంద్రశేఖర్(24),అక్టోబర్ 31వ తేదిన ఉదయం 10గంటల 30 నిమిషాలకు రోజు మాదిరిగానే ద్విచక్రవాహనంపై తమ్ముడు గణేష్‌ను పురానాపూల్ ధర్తిమాత దేవాలయం సమీపంలో విడిచిపెట్టి వస్తుంటాడు.కానిఅక్టోబర్ 31 తమ్ముని విడిచి పెట్టిన అన్న చంద్రశేఖర్ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది.నవంబర్ 1వ తేదిన చంద్రశేఖర్‌భార్య కె.స్వాతి గోషామహల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని తన భర్త కనిపించడంలేదని పోలీసులకు విన్నవించింది.పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. దాదాపు కుటుంబ సభ్యులతో వెతికినాఆచూకి తెలియ రాలేదన్నారు.ఇంటి ద్విచక్రవాహనంపై వెళ్లిన సమయంలో ఒంటిపై బ్లాక్ అండ్ వైట్‌షర్టు,బ్లూప్యాంట్ ఉందన్నారు.చంద్రశేఖర్ ఎక్కడైనా కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఎస్ఐ అరవింద్‌గౌడ్ సెల్ నెంబర్8712660476 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాల ని కోరారు.ఈ కేసును గోషామహల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివా సులు ఆధ్వర్యంలో ఎస్ఐ అరవింద్‌గౌడ్ దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు రత్న అవార్డులు

**- 20లోగా దరఖాస్తులకు ఆహ్వానం**

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త**

తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్, సొసైటీ ఫర్ సస్టెయినబుల్ అగ్రికల్చర్ సంస్థ సమన్వయంగా వ్యవసాయ రంగంలో విశేష కృషి చేసిన రైతులకు రైతు రత్న అవార్డులు ఇవ్వాలని నిర్ణయించాయి. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ చైర్మన్ బీ కృపాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో వీటి వివరాలు తెలిపారు. ఈ పురస్కారాలకు ఈ నెల 20వ తేదీలోగా రైతులు తమ దరఖాస్తుల పంపాలని సూచించారు. తమ దరఖాస్తులను స్థానిక వ్యవసాయ అధికారులకు సమర్పించ వచ్చన్నారు. లేకున్నట్లయితే పోస్టు ద్వారా కూడా రైతులు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని చెప్పారు. పోస్టు ద్వారా పంపే వారు ఇంటి నంబర్ 14298/4, వీధి నంబర్ 1, అశోక్‌నగర్ హైదరాబాద్-500020కు పంపవచ్చునని సూచించారు. కాగా సుస్థిర, సమీకృత, వినూత్న వ్యవసాయ, ఉద్యానపంటల సాగు, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయరంగంలో విశేషంగా రాణించే రైతులకు ఈ పురస్కారాలకు ఎంపిక చేయనున్నట్టు వెల్లడించారు. ఎంపిక చేసిన ఈ అవార్డులను డిసెంబర్ 3,4 తేదీల్లో కన్హశాంతివనంలో నిర్వహించే మహాకిసాన్ మేళా-2025లో అందజేయనున్నట్టు పేర్కొన్నారు.

### ఉత్సాహభరితంగా బాలల దినోత్సవ వేడుకలు

**నాంపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త :**

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ జవహర్ బాల భవన్‌లో వేడుకలు వైవిధ్య, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలభవన్ సంగీత నృత్య విభాగాల చిన్నారి విద్యార్థులచే పలు అంశాలతో సంగీత, నృత్య ప్రదర్శనలు నవరసభరితం, రమణీయంగా జరిగాయి. ఇందులో జిహెచ్ఎం ఆలియా పాఠశాల, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల బాలబాలికలచే వివిధ ప్రదర్శనలు అత్యంత వైభవంగా నిర్వహించబడి అందరి ప్రశంసలు అందుకున్నాయి. కార్యక్రమంలో జవహర్ బాలభవ న్ సంచాలకురాలు ఎస్.విజయలక్ష్మి,టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలతో అక్రమాల తొలగింపు



జేసిబితో చదును చేస్తున్న దృశ్యం

**దుండిగల్, నవంబర్ 15 ప్రభాతవార్త:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని గాయత్రి గార్డెన్స్‌లో అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న బస్సు పార్కింగ్, కూలీలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను హైకోర్టు ఆదేశానుసారం శనివారం మున్సిపల్, పోలీస్‌శాఖ అధికారులు సంయుక్తంగా తొలగించారు. ఈసందర్భంగా కమీషనర్ వేంకటేశ్వర్‌నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో సిఐ సతీష్, ఎస్సై రామ్మోహన్ రెడి,రెవిన్యూ ఆఫీసర్ నాగేశ్‌బాబు, ఇంజినీర్ సురేందర్ నాయక్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిట్స్‌వచ్చి పారిశుధ్య కార్మికుడు మృతి

**కుత్బుల్లాపూర్, నవంబరు 15 ప్రభాతవార్త :** పారిశుధ్య పనులు నిర్వహిస్తు చెత్తను తగలబెడుతున్న సమయంలో ఫిట్స్ వచ్చి ఆ మంటలోపడి కార్మికుడు మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం జనగాం జిల్లా కేశవపురంకు చెందిన పి.ఆంజనేయులు కుత్బుల్లాపూర్ సర్కిల్ పారిశుద్ధ్య విభాగంలో గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తు బార్యా, పిల్లలను పోశిస్తున్నాడు. శనివారం ఉదయం పారిశుద్ధ్య కార్మికులు చెత్తను ఏరుతఉండగా మంటల్లో కాలిన శవం కార్మికులకు కనిపించింది. ఇది గుర్తించిన కార్మికులు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వగా వారు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం విచారణలో భగత్‌సింగ్‌నగర్‌లో నివవాసముండే పి.ఆంజనేయులు పారిశుద్ధ్య విభాగం పనిలో భాగంగా ఈనెల 14న గురువారం ఉదయం విధులకు వెళ్లాడు. అయితే సాధారణంగా మధ్యాహ్నం రెండుగంటలకు డ్యూటీనుండి రావాల్సిన యజమాని రాకపోవడంతో వెతికినా ఫలితంలేకపోవడంతో ఆంజనేయులు బార్య బాలమణి, కుమారులు శ్రీను, కుమార్తె శిరీషాలు పోలీసులను ఆశ్రయించారు. అయితే శనివారం గుర్తుతెలియని శవం చెత్తఏరుతుండగా కనిపించడంతో ఆశవాన్ని పరిశీలిస్తే మరణిచింది పారిశుద్ధ్య కార్మికుడు ఆంజనేయులు అని తేలింది. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీఆసుపత్రికి తరలించారు

# యువత మానసిక సవాళ్లను ఎదుర్కోవాలి

**-తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎంఏ కరీం**



**అత్తాపూర్ నవంబరు 15, ప్రభాతవార్త :**

యువత తమ భవిష్యత్తు పై దుష్ప్రభావాన్ని కలిగించే ఆలోచనలతో అప్రమత్తంగా ఉండాలని, జీవితంలో ఎదురయ్యే మానసిక సవాళ్లను ఎదుర్కొంటే ఆత్మవిశ్వాసమే ఆయుధంగా నిలుస్తుందని, మానసిక వికాసంతోనే అద్భుతాలు సృష్టించవచ్చని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం అన్నారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మరియు మేరా యువ భారత్ తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం రాజేంద్ర నగర్ లోని కోఆపరేటివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో జాతీయ స్థాయిలో గిరిజన యువజన మార్పిడి కార్యక్రమాన్ని మానసిక వ్యక్తిగతతో పాటు సమాజ అభివృద్ధి ఒక మెట్టు ఉండేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొని యువతీ యువకుల కోసం మానసిక శక్తివంతమైన ఆచరణాత్మక సెషన్ ప్రయోగాత్మక పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం మాట్లాడుతూ.. యువత మనోవికాసాన్ని పెంపొందించుకుని మానసిక ఒత్తిడిని అధిగమిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని, తన వ్యక్తిగత స్థాయికి తగినట్టుగా నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. అవకాశాలన్నింటిని అదృష్టంగా భావించాలని, అలాగని అవి వారసత్వాలు కూడా కావని వాటిని పట్టుదలతో సాధించుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు. అవకాశాలు అన్ని రంగాలలో ఉన్నాయని వాటిని అందుకోవాలన్న తపన ఉంటే అవి అందరి సొత్తు అని అన్నారు. విజయం ఏ ఒక్కరి సొత్తు కాదు అది అందరికీ సాధ్యమే అని నిరూపించారు. డిజిటల్ మరియు అంతర్జాల రూపంలో ఎదురయ్యే మానసిక వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత సైకలాజికల్ అసిస్మెంట్ టెక్నిక్స్ లను మనసు మల్లింపు విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరీం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా యువజన అధికారిని కుష్బూ గుప్తా పూర్తి స్థాయిలో తన బాధ్యతలను నిర్వహించి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. హైదరాబాద్ జిల్లా యువజన ప్రతినిధి మనోజ్ తన అద్భుత వ్యాఖ్యానంతో సభికులను ఆకట్టుకున్నారు. కార్యక్రమ నిర్వహణలో యువజన సంఘాల ప్రతినిధులు, యూత్ వాలంటీర్స్ పవన్, రుత్విక్, రాకేష్, అజిత్, తరుణ్, జగన్, మధు, శివ అత్యంత కీలకమైన పాత్ర పోషించారు. అనంతరం కుమారి పావని కథక్ నృత్య ప్రదర్శన, కుమారి లిఖిత సెమీ క్లాసికల్ డ్యాన్స్ అందరిని ఆకట్టుకునే విధంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా, జార్ఖం డ్, ఛత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి విచ్చేసిన యువజన ప్రతినిధులు మరియు ఆయా రాష్ట్రాల నుంచి విచ్చేసిన యువతీ యువకులు పాల్గొన్నారు.

## నిజాంపేట్‌లో విద్యార్థులు మోడల్ ఐక్యరాజ్య సమితి సమావేశాలు

**నిజాంపేట్, నవంబర్ 15, ప్రభాతవార్త**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

విజ్ఞాన బో ట్రీ స్కూల్ నిజాంపేట్‌లో విద్యార్థులు మోడల్ ఐక్యరాజ్య సమితి సమావేశాలను శనివారం అద్భుతంగా నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి విచ్చేశారు. గౌరవ అతిథిగా మాజీ ఐఏఎస్ అధికారిణి పూనం మాల కొండయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలంలో అభివృద్ధిలో స్త్రీ పురుషభేదం లేదన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసంలో కీలకపాత్ర పోషిస్తాయని, క్రీడలను కూడా హాబీగా వృత్తిగా స్వీకరించవచ్చు అని అన్నారు. విజ్ఞాన్ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా స్థానిక జాతీయ అంశాలతో పాటు అంతర్జాతీయ అంశాలలోకూడ అవగాహన కలిగించటం ప్రోత్సహించటం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ వైట్ చైర్పర్సన్ శ్రీమతి రాణి రుద్రమదేవి మాట్లాడుతూ విజ్ఞాన్ విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి కృషి చేస్తుందని, విజ్ఞాన్ విద్యార్థుల కోసం ఈవెంట్లు నిర్వహిస్తుందని, నిత్యం ఏదో ఒక ఈవెంట్ పాఠశాలలో జరుగుతుందని, ప్రతి విద్యార్థి ఏదో ఒక ఈవెంట్‌లో పాల్గొనేలా చూస్తామని అన్నారు. అలాగే వార్షికోత్సవం లాంటి కార్యక్రమాలు (ప్రోగ్రామ్స్), బడ్జెట్, రిపోర్టులు తయారుచేసి చదవడం మొదలైనవన్నీ పూర్తిగా విద్యార్థులే చూసుకుంటారని, ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకోవడం, వారికి పుస్తకాలు అందజేయడం, వృద్ధాశ్రమాలకు సేవలను అందించడం, దానధర్మాలు చేయడం లాంటి కమ్యూనిటీ సర్వీసెస్ కూడా విజ్ఞాన్ ప్రోత్సహిస్తుందన్నారు. చదువుతోపాటు క్రీడలకు, ఇతర అంశాలకు కూడా కర్యులంలో ప్రాధాన్యమిస్తామని,స్ఫూర్తిదాయకమైనటువంటి వ్యక్తులను తీసుకువచ్చి విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్ పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ ఏవిఎన్ పద్మజ, విద్యార్థులు, తల్లిదండ్రులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో స్థలాలు విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్



ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన ఉప్పల్ పోలీసులు దృశ్యం.

**ఉప్పల్, నవంబరు 15 ప్రభాతవార్త :** ఇతరులకు చెందిన ప్లాట్లను నకిలీ పత్రాలు సృష్టించి విక్రయిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట మారుతీనగర్‌కు చెందిన బిఆర్ విజయకుమారి (58) అనే మహిళకు 1993లో ఉప్పల్ విజయపురికాలనీలో కట్నం కింద 200 గజాల స్థలం ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఆమె బతికి ఉండగానే చనిపోయినట్లు మరణ ధృవీకరణ పత్రం, ప్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ సృష్టించి తన కూతురు చాటల రమ్య అలియాస్ జజాల రమ్య రాజీవ్‌గృహకల్ప సూరారం, తానే స్థలానికి వారసురాలునని చెప్పి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. దీనిని తిరిగి స్వరూప్‌నగర్‌లో నివసించే రాచాల వెంకటరమణ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకుని అనంతరం విజయపురి కాలనీకి చెందిన రంగ సతీష్‌గౌడ్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. అందులో వంద గజాల స్థలాన్ని చాకలి లక్ష్మిదేవికి అమ్మి మోసం చేశారని తెలిపారు. అదే విధంగా ఉప్పల్ సాయిబాబా కాలనీలో కూడా మరో ప్లాట్‌ను నిజమైన యజమాని బొమ్మ సముద్రం అనురాధ బతికి ఉండగానే చనిపోయినట్లు మరణ ధృవీకరణ పత్రం సృష్టించి కాయ ఉపేందర్‌కు అమ్మి మోసం చేశారని తెలిపారు. వీరికి ఈస్ట్ గోదావరికి చెందిన కార్తీక్‌రెడ్డి అలియాస్ కార్తీకేయ అనే వ్యక్తి సహకరించారని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.ఇతరు పరారీలో ఉన్నాడని, మిగిలిన ముగ్గురు నిందితులైన రాచాల వెంకటరమణతోపాటు, రంగ సతీష్‌గౌడ్, చాటాల రమ్యలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డయాబెటిస్ రోగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి : డాక్టర్ ఆర్ ఎం అంజనా

**మెహిదీపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త :**

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తేనే డయాబెటిస్ ను అధిగమించ గలుగుతామని డాక్టర్ మోహన్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎం. అంజనా తెలిపారు. ప్రపంచ డ యాబెటిస్ దినోత్సవం పురస్కరిం చుకొని డాక్టర్ మోహన్ డయాబె టిస్ స్పెషాలిటీస్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం గుడిమల్కాపూర్ హోటల్ కినారా గ్రాండ్ లో డయాబెటిస్ రోగులకు అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఆర్. ఎం అంజనా ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... డయాబెటిస్ ఒకరి ఆత్మస్థైర్యాన్ని పరీక్షించినా, సంకల్పం మరియు ఆశతో జీవించే వారిని అది ఓడించలేదని ప్రతి అవార్డు గ్రహీత మనకు గుర్తు చేస్తున్నారని తెలిపారు. సరైన సంర క్షణ జీవనశైలి మరియు సానుకూల దృక్పథంతో డయాబెటిస్ ను సమర్థంగా నియం త్రించవచ్చు అన్నారు. మా లక్ష్యం కేవలం చికిత్స కు మాత్రమే పరిమితం కాదని, అది జీవితాలను శక్తివంతం చేయడం కూడా మా బాధ్యత అని తెలిపారు. కార్యక్ర మంలో భాగంగా డైట్ ఎక్స్ పో ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో ఆచరణాత్మక పోషకాహార చిట్కాలు మరియు ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రదర్శించామని తెలిపారు కార్యక్రమంలో. డయాబెటిస్ రోగులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువులలో చేపపిల్లల వదిలిన మండల అధికారులు

**-పాల్గొన్న గ్రామ పెద్దలు,ముదిరాజ్ సంఘం సభ్యులు**

**కేశంపేట, నవంబర్ 15 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ సొసైటీలకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శనివారంకేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి, కొత్తపేట గ్రామాలలో ని పెద్ద చెరువులలో చేప పిల్లలను మండల అధికారులు, గ్రామ పెద్దలు ముదిరాజ్ సంఘం, సభ్యుల ఆధ్వర్యంలో చెరువులలో చేపపిల్లలను వదిలే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీశిదీవీ రవి చంద్ర కుమార్ రెడ్డి, పల్లె బాలేశ్వర్, యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజు, పంచాయితీ కార్యదర్శి స్వరూప్, వెంకటయ్య, ఏర్పుల సత్యయ్య, ఏర్పుల లింగం, పాపయ్య, మల్లేష్ గౌడ్, సురం శేఖర్, ఉదయ్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్, కృష్ణ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.కొత్తపేట గ్రామంలోని పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరు జగదీశ్వర్ చేతుల మీదుగా చేప పిల్లలను వదిలే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ సిబ్బంది ఏసుదాసు, యాదగిరి, అంబేద్కర్, తోపాటు గ్రామం మత్స్యకార సంఘం అధ్యక్షుడు కాడేమోని జంగయ్య సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు

**కేశంపేట నవంబర్ 15 ప్రభాతవార్త**



కేశంపేట మండల పరిధిలోని దత్తాయిపల్లి గ్రామం నుండి వేముల నర్వ, ఇప్పలపల్లి గ్రామాలకు వెళ్లే రహదారులకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను శనివారం దత్తాయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ డోజర్ సహాయంతో తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని గుర్తించి వాహనదార్లకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఈ పిచ్చి మొక్కలను తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు కానుగుల రవి ముదిరాజ్ కానుగుల సత్యం ముదిరాజ్ గట్లవెల్లి కుమార్ లు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



వృద్ధులతో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబరు 15, ప్రభాతవార్త :** తాండూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. యాలాల మండలం కోకట్ గ్రామ పరిధిలో శనివారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాస్నం శరణుబసప్ప, విరాళదాత చంద్రకాంత్‌చారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. చలి తీవ్రత వల్ల ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కోకట్ గ్రామానికి చెందిన 60 మంది వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతినెలా రెండవ, నాలుగవ గురువారాల్లో పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. తాండూరులోని రేయిన్‌బో ఆసుపత్రిలో చేపట్టే ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. నియోజకవర్గం పరిధిలో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని శరణు వివరించారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు గౌరీశంకర్, సుధాక్, నారాయణరెడ్డి, బజారప్ప, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించండి..



కొందుర్గు నవంబర్ 16 ప్రభాతవార్త. డ్రైవర్లు వీధి నిర్వహణలో ఉన్నప్పుడు తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ డ్రైవర్లను కోరారు. శనివారం నాడు ఆయన మండల కేంద్రంలోని డ్రైవర్ లందరికీ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిప్పర్లు, ట్రాక్టర్లు జెసిబి లు నడిపే డ్రైవర్లు నిరక్ష్యంతో వాహనాలు నడపడం తో అనేక రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందన్నారు. అలా కాకుండా తప్పకుండా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి ప్రమాదాల నివారణలో తమ వంతు భాగస్వామ్యం కావాలని ఆయన డ్రైవర్లకుసూచించారు. ముట్పూర్‌పాఠశాలలో చట్టాలపై అవగాహన. శనివారం మధ్యాహ్నం మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్సై రవీంద్రనాయకు విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై ,ట్రాఫిక్ నియమ నిబంధనలపై, సైబర్ నేరాల పట్ల ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల విద్యాధికారి ని గాయత్రి దేవి ,ఎస్సై బాలస్వామి ,పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి



విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి

కొందుర్గు నవంబర్ 15 ప్రభాతవార్త. ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే రైతు మృతి చెందినసంఘటనమండల పరిధిలోని పులుసుమామిడి గ్రామంలో జరిగింది. పులుసు మామిడి గ్రామానికి చెందిన రెడ్డి నరసింహులు 43 శుక్రవారం నాడు పొలానికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళి రాత్రి వరకు ఇంటికి రాలేదనీ, చుట్టుపక్కన వెతికిన అతడుఎక్కడ కనిపించలేదు. శుక్రవారంఉదయం అతని వ్యవసాయ పొలం సమీపంలో గల ట్రాన్ ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి మృతి చెంది ఉన్నట్లు కనిపించిందని మృతుని భార్య యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై రవీంద్రనాయక్ తెలిపారు.

## నందిగామ బైపాస్ రోడ్డులో.. ఆటోట్రాలీ బోల్తా

**ఇద్దరికి స్వల్ప గాయాలు.. ట్రాఫిక్ జామ్**



(నందిగామ నవంబర్ 15 ప్రభాతవార్త) నందిగామ మండలం 44 వ బైపాస్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం ట్రాలీ ఆటో బోల్తా పడింది. కాకినాడ నుండి మహబూబ్నగర్ వైపు కొబ్బరి కాయల లోడుతో వస్తున్న ట్రాలీ ఆటో నందిగామ శివారులో ఎమ్మెస్ఎన్ పరిశ్రమ వద్ద టైర్ బ్లాస్ట్ కాబడి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాలీ డ్రైవర్ మరొకరికి స్వల్ప గాయాలై తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ప్రమాద సమాచారం తెలిసిన నందిగామ పోలీసులు రోడ్డుపై పడి ఉన్న ట్రాలీ ఆటోను పక్కకు జరిపి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## ఆంజనేయస్వామి పల్లకీ సేవ

**షాద్‌నగర్ టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త :** షాద్‌నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాలయంలో భక్తులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. పట్టణానికి చెందిన గుడ్ల నవీన్, కుర్ర భాను, గోనబత్తుల రామకృష్ణ మిత్రులబృందంభక్తులకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా బాలానగర్‌కు చెందిన శివపార్వతి నందీశ్వర్ రెడ్డి దంపతులు అన్నదానానికి 10 కేజీల పెరుగును అందజేశారు. ఈ సందర్భంగా వారికి దేవాలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు,అనుమారి వెంకటయ్య,జి.వసంతరావు, బాలానగర్ అనంతరెడ్డి, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, దామోదర్ యాదవ్, శంకర్ గౌడ్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, యాదగిరి, నందీశ్వర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగలక్ష్మయ్య, భజనభక్త బృందం మహిళలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కడ్తాల్, నవంబర్15, ప్రభాతవార్త :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ అన్నారు. శనివారం ముద్విన్ గ్రామంలోని సింగల్ విండో కౌంటర్ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, సింగల్ విండో వైస్ చైర్మన్ డి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు మద్దతు ధర రూ. 2369 పైసలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని రైతులు తేమశాతం వచ్చే విధంగాచూసుకోవాలనితేమశాతం ఉంటేనే గిట్టుబాటు ధరలభ్యమవు తుందని తెలిపారు. వరి ధాన్యం తీసుకువచ్చే రైతుల కోసం అన్ని రకాల ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఎవరు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వారికి గిట్టుబాటు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి రూ. 500 బోనస్ కూడా ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని గంపవెంకటేష్ గుప్త కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్



విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, చేగూరి వెంకటేష్, బేరి వెంకటయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు లచ్చి రామ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బిక్య నాయక్, శ్రీనివాస్, గోపాల్, మహేష్ యాదవ్, సురేందర్ రెడ్డి, రాజు, పొట్టి శ్రీను, మహేష్, ముత్యాలు, గోపాల్, జంగిలయ్య, జంగయ్య యాదవ్, జివిజి యువజన సంఘం అధ్యక్షుడు సతీష్, ప్రశాంత్, పవన్, నరసింహ, గోపాల్, సింగల్ విండో సీఈవో దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## నవీన్‌యాదవ్ గెలుపు పై హర్షం వ్యక్తం చేసిన కొన్నింటి సురేష్

**మోమిన్‌పేట్, నవంబర్ 15, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల మోమిన్ పేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కోల్కుంద మాజీ సర్పంచ్ తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొనింటి సురేష్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం సురేష్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నవీన్ యాదవ్ పైన సోషల్ మీడియావేదికగాఅనేకదుష్ప్రచారాలుచేసినకూడా, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్‌ను 25, వేల ఓట్ల మెజారిటీతో గెలిపించడం ఆనంద దాయకమని అన్నారు. ఉప ఎన్నికల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహచర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్, తుమ్మల నాగేశ్వరరావు మరియు కవులు, కళాకారులు, మేధావులకుప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే10 ఏండ్ల వరకుకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అశాభావం వ్యక్తం చేశారు.

## కనులపండువగా శివపార్వతుల కళ్యాణం

**నందిగామ, నవంబర్15(ప్రభాతవార్త)** నందిగామలోని శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాల్నయలో శనివారం ఆలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం కనుల పండువగా వేదబ్రహ్మణుల మంత్రోచ్చరణల మధ్య ఎం శేఖర్ పంతులు దంపతులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందు గా ఆలయ సన్నిధిలోమాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి , సీనియర్ జర్నలిస్టు సార రవికుమార్ గౌడ్ తదితరుల దంపతులతో కలిసి యజ్ఞ హోమాలు జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ వేడుకల్లోమాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, షాద్నగర్ ఏఎంసి డైరెక్టర్ సి నర్సింలు, కాంగ్రెస్ నేత శ్రీకాంత్ గౌడ్, బలిజ లింగం, కుందారం ర్నారెడ్డి, చించేటి కృష్ణ గౌడ్ ,బి జంగయ్య గౌడ్, జిల్లెల్ల సత్తిరెడ్డి, వెంకట్ రెడ్డి, తడకల జంగయ్య, కారోబార్ శ్రీను,గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతోనే గుర్తింపు ఎమ్మెల్యే



**షాద్‌నగర్, నవంబర్15(ప్రభాతవార్త)** క్రీడలు చక్కని ఆరోగ్యంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులకు గుర్తింపుని తెస్తాయని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో ఆరితేరితే భవిష్యత్తులో అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. క్రీడా శిక్షకులు అంకితభావంతో పనిచేసే గ్రామీణ విద్యార్థులను ఉన్నత స్థాయికి చర్చేందుకు కృషి చేయాలని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తాను కూడా వ్యక్తిగతంగా క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలన్నీ అందజేస్తానని వెల్లడించారు. ప్రస్తుతం క్రీడాకారులు తమ ప్రతిభను చాటేందుకు క్రీడా స్టేడియంలో మరింత అభివృద్ధి చేస్తున్నానని, త్వరలో గ్రామీణ ప్రాంతమైన కొందరు మండల కేంద్రంలో కూడా మినీ స్టేడియం ఏర్పాటు అవుతుందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల తెలంగాణలో క్రీడాకారుల సత్తా ఏమిటో, వారి పోరాట పటిమ ఎలా ఉంటుందో నిరూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల విద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ పాఠ శాల స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఈ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. పూర్తిస్థాయి పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, జనిగ జగన్, ముబారక్ అలీ ఖాన్, సీతారాం, గోదా మాధవులు, వీర్లపల్లి అన్వర్, మహబూబ్, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**కాంగ్రెస్ యువ నాయకుడు నాగేష్**

**కేశంపేట నవంబర్ 15 ప్రభాతవార్త**

వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలైన వారికి ముఖ్యమంత్రిసహాయనిధివరంలాంటిదని కాంగ్రెస్ యువ నాయకుడు ఎదిరే నాగేష్ అన్నారు. శనివారం కేశంపేట మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామానికి చెందిన వెంకటాపురం కృష్ణయ్యకు 60వేలుమంజూరు అయిన సీఎం సహాయనిధి చెక్కును నాగేష్ బాధితుడికిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనారోగ్యాల బారిన పడి ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, చెన్నయ్య, దోమ యాదయ్య, ఇమిడి తిరుపతయ్య, మల్లేష్, బాయిగడ్డయాదగిరి, మహేష్, శ్రీకాంత్, నరేష్, మధుకర్, నరసింహ, శీను, నైరు, చంద్రయ్య పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

**పూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త :** నేటి బాలలే రేపటి పౌరులు అందుకోసంప్రతిఒక్కరుతమజీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలనిప్రధానోపాధ్యాయులు రాజు పేర్కొన్నారు. పూడూరు మండలం పరిధిలోని కద్మూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో చిన్నారులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తమ గురుతర బాధ్యలను ఎరుగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సమాజంలో పెద్దలపట్ల గౌరవంగా మెలిగినవారికి మంచిగుర్తింపుఉంటుందని వివరించారు. తల్లిదండ్రులుతమ పిల్లల చదువులపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాల పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకన్నా ప్రభుత్వ పాఠశాలలో మంచి అనుభవమున్న ఉపాధ్యాయులు ఉండడంచేత విద్యార్థులు మెరుగైన విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. తరగతి గదిలో తమతోటి విద్యార్థులకు విద్యను బోధిస్తున్న సమయంలో వారినుండి వచ్చిన స్పందన జీవితంలో మరువలేనిదని, ఉపాధ్యాయులగా మారిన పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. తమ గురువుల ప్రోత్సాహంవల్లనే తాము ఉపాధ్యాయ వృత్తికి ఉండే విలువల గురించి తెలుసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులునువానయ్య, రాంచంద్రయ్య నవీన్‌కుమార్, షఫీ, జ్ఞానేశ్వరి, స్వాతి, రాంప్రసాద్, గ్రామ పెద్దలు తదితరులుపాల్గొనగా, ప్రధానోపాధ్యాయులుగాసిద్ధు, డిఇఓగా అక్షిత, వ్యాయామఉపాధ్యాయుడుగాహరిప్రసాద్, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన కీర్తన, వర్షిత యశస్విని, షశాంక్, సాత్విక్, జగదీష్‌లకు బహుమతులను అందించారు.



## సత్వర న్యాయం అందించడమే లోక్ ఆదాలత్‌ల లక్ష్యం

**-జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జీ శ్రీనివాస్ పిలుపు**

**చేవెళ్ల నవంబర్ 15, ప్రభాతవార్త:** ప్రజలకు త్వరగా న్యాయం అందించడం కోసమే లోక్ ఆదాలత్‌లను నిర్వహిస్తున్నామని జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జీ శ్రీనివాస్ అన్నారు. శనివారం చేవెళ్ల కోర్టు కాంప్లెక్స్‌లో స్పెషల్ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జీ శ్రీనివాస్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా తక్కువ ఖర్చుతో ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం కేవలం లోక్ అదాలత్‌లోనే ఉందన్నారు. రాజీ చేసుకునే అవకాశం గల వివిద రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తీ విభజన కేసులు వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబందించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్ మోటారు వాహన చట్టం ఉల్లంఘన, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరి కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులను పరిష్కరించుకోవాలన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దని, రాజీ అంటే విజయం వైపు అడుగులు వేసే నిజమైన మార్గమన్నారు. న్యాయశాఖ అందిస్తున్న అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీ పడదగిని కేసులను పోలీసులు వాటిని గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా





రాజీ చేసుకోవాలనుకునే వారు సంబందింత పోలీసులను సంప్రదించి వివరాలను అందించాలన్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరగా న్యాయం అందితుందన్నారు. ప్రజలకు త్వరగా న్యాయం అందించడమే తమ న్యాయశాఖ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ ధశరథ రామయ్య, చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జీ విజయ్‌కుమార్, బార్ అసోసియోషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీలో బాలోత్సవ్ వేడుకలు



వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో నిర్వహించిన బాలోత్సవ్

**ఘట్‌కేసర్‌రూరల్, నవంబర్15,** ప్రభాత వార్త: వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో నిర్వహించిన బాలోత్సవ్ వేడుకలకు దాదాపు 600 మంది బాలబాలికలు పాల్గొన్నట్లు యూనివర్శిటీ సీఈవో నీలిమా తెలిపారు. యూనివర్శిటీ క్యాంపస్‌లో శనివారం బాలోత్సవ్ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. కళాశాల డీన్ జివిఎస్. అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో యూనివర్శిటీ సీఈవో పాల్గొని మాట్లాడుతూ బాలబాలికలు తమ ప్రతిభ పాటవాలు ప్రదర్శించడానికి ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ దఫా బాలోత్సవ్ వేడకలకు ఆయా ప్రాంతాలకు చెందిన 20 ప్రభుత్వప్రైవేటు పాఠశాలలకు చెందిన దాదాపు 600 మంది బాలబాలికలు పాల్గొన్నారు. బాలబాలికలు తమ ప్రతిభను వివిధ సాహిత్య, సంస్కతిక కళా కార్యక్రమాల ద్వారా ప్రదర్శిండం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ఉత్తములుగా నిలిచిన విజేతలకు ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు పంపిణీ చేశారు. ఫీజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తారా సింగ్ ఠాగూర్, సోషల్ ఎమర్షన్ అసోసియేట్ డైరెక్టర్ సి.మల్లేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న నేతలు

**కుల్కచర్ల, నవంబర్15 ప్రభాతవార్త:** గత పది సంవత్సరాల నుండి పేదలకు సొంతింటి కల సహకారం కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో కళా సహకారమవుతుందని కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షులు వెంకయ్య గౌడ్‌అన్నారు. శనివారం మండల పరిదిలోని తిర్మలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తర్వాత అనే అభివృద్ధి పనులు చేపడుతుందని, గత ప్రభుత్వం చేసిన అప్పులు తిర్చడానే సమయం పడుతుందన్నారు. అయిన పేదలకు అనే పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు కృష్ణ రెడ్డి, నర్సింలు గౌడ్, శివయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పరీక్ష ఫీజులను భరించిన బిఆర్ఎస్ యువ నాయకుడు





విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రి అందజేసిన దృశ్యం

**కేశంపేట నవంబర్ 15 ప్రభాతవార్త**

కేశంపేటమండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో విద్యార్థుల విద్యా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ మరో సేవా కార్యక్రమాని కి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి చదువుతున్న 16 మంది విద్యార్థుల పరీక్ష ఫీజులను స్వయంగా భరించి, ఆయన పేద విద్యార్థులకు అండగా నిలిచారు. పరీక్ష ఫీజులతో పాటు, విద్యార్థులు చదువులో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షి స్తూ పాడ్లు, పెన్నులు, స్టేషనరీ సామగ్రిని కూడా ప్రేమ్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి కీలకమైన దశ. మీరు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని దాంతోపాటు మన గ్రామానికి పేరు తెచ్చిన వాళ్ల అవుతారని అన్నారు. మీరు చదువుకోవడానికి మీకు ఏ అవసరం ఉన్నా నేను ఎల్లప్పుడూ అండగాఉంటానుఅనివిద్యార్థులనుప్రోత్సహించారు. అలాగే తల్లిదండ్రులు చూపుతున్న శ్రమ, ఉపాధ్యాయుల మార్గదర్శకతను గుర్తుచేస్తూ, విద్యార్థులు ప్రతిరోజూపాఠశాలకుహాజరైసమయాన్నివృథాచేయకుండాచదువులో ముందుకు సాగాలనిసూచించారు. విద్యపై మక్కువతో విద్యార్థులకు చేయూతనందిస్తూ భరోసా కల్పిస్తున్నయువనాయకుడుకానంప్రేమ్‌కుమార్ గౌడ్ నువిద్యార్థుల తల్లిదండ్రులుపాఠశాలఉపాధ్యాయులుఅభినందించారు. కార్యక్రమంల ప్రధానోపాధ్యాయులు చక్రధర్, ఉపాధ్యాయులబృందం, పిజగన్ మోహన్ రెడ్డి, పల్లె అశోక్, దశరథ్, సత్యం గౌడ్, కానం ఉదయ్ గౌడ్, శ్రీశైలం, అరవింద్, అసిఫ్, మాధవ్, సురేష్, వంశీ, రఘు తదితరులు పాల్గొన్నారు.

### హాస్పిటల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

**షాద్‌నగర్, నవంబర్15, ప్రభాతవార్త :** హైదరాబాద్ హస్తినపురంలో విరాట్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ను ప్రారంభించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. అనంతరం హాస్పిటల్‌ను సందర్శించి సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగాహాస్పిటల్‌యాజమాన్యానికిఆయనశుభాకాంక్షలుతెలిపారు. అనంతరంమాజీఎమ్మెల్యే గారిని యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ఏరోళ్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు.

ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా భూమికోసం భుక్తి కోసం ఆదివాసీ విముక్తి కోసం బిర్సా పోరాటం... శ్రీను నాయక్. హైదరాబాద్లోనే గాంధీ భవన్ లో ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ట్రికార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు శ్రీను నాయక్ మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రంలో జన్మించిన బిర్సా ముండా నవంబర్ 15, 1875 తేదీన జన్మించారు. అరాచకమైన పాలన బ్రిటిష్‌పాలన నడుస్తున్నటువంటి తరుణంలో బ్రిటిష్ వారు అడవుల్లో ఉన్నటువంటి ఆదివాసుల పైన అనేక అఘాయిత్యాలు చేసిన సందర్భంలో శిస్తు పేరిట ఆదివాసి మహిళల పై అరాచకాలను సృష్టిస్తున్న అన్ని పరిణామాలకు వెతిరేకంగా నాడు బిర్సా ముండా ఆదివాసుల ఆత్మగౌరవం కోసం ఆదివాసుల హక్కుల కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు.

ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఈరోజు కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఆదివాసుల యొక్క హక్కులను కాలరాస్తూ చెలగాటమాడుతుంది బిర్సా ముండా యొక్క స్ఫూర్తిని అందరూ ఆదర్శప్రాయంగా తీసుకుంటూ వారి యొక్క ఆశల సాధన కోసం ఆదివాసులంతా ఏకమై ఆదివాసుల హక్కులను అడవి సంపదను ఈ ప్రకృతిని సంరక్షి ంచుకునే బాధ్యత మనదని శ్రీను నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల నుండి వచ్చిన జిల్లా అధ్యక్షులు కార్యకర్తలు షాద్నగర్ నుండి గోపాల్ నాయక్ వినోద్ నాయక్ రఘునాయక్ అదే విధంగా తదితరులు పాల్గొన్నారు.